# కాంగ్రెస్‌వి బూటకపు గ్యారెంటీలు



ధర్మారం: పైడి చింతలపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఈశ్వర్

- 50 ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారమిస్తే చేసిందేమీలేదు
- ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తాం
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, నవంబర్ 19: 'యాభై ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారమిస్తే ప్రజలకు చేసిందేమీ లేదు. సరిగ్గా కరెంటిచ్చిందిలేదు..పంటలకు నీరిచ్చిందిలేదు..కానీ ఇప్పుడు బూటకపు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చి ఉద్ధరిస్తామంటున్నరు..వారిని నమ్మొద్దు' అంటూ కొప్పుల ఈశ్వర్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆదివారం రాత్రి ధర్మారం మండలం రామయ్యపల్లి, చింతలపల్లి, రచ్చపల్లి, గురుపల్లి, పైడిచింతలపల్లి, కానంపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రకు మంత్రి ఈశ్వర్ హాజరై ఇంటింటా ప్రచారం చేశారు. కొప్పులకు మహిళలు బతుకమ్మలతో ఎదురెగి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్ద పడిగాపులు పడేవారని గుర్తుచేశారు. ఎరువులు, యూరియా కోసం చెప్పులను లైన్లో పెట్టే దుస్థితి ఉండేదని చెప్పారు. పేద వర్గాల మేలు కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని మండిపడ్డారు. ఆ పార్టీకి చెందిన నాయకులు ఢిల్లీ నుంచి టూరిస్టుల్లా వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ పాలనను మాత్రమే నమ్మాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా రైతాంగానికి అన్ని రకాల మేలు చేసిన ప్రభుత్వం తమదే నని అని ఆయన అన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేస్తుందని తమను మాత్రమే ప్రజలు నమ్మాలని మంత్రి ఈశ్వర్ కోరారు. ముఖ్యంగా తెల్ల రేషన్ కార్డులను ఉన్న మహిళలందరికీ సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3,000 గౌరవ భృతిని అందిస్తామని, సన్న బియ్యం అందిస్తామని,రూ. 400 కే సిలిండర్ గ్యాస్, రూ.5 ఐదు లక్షల బీమా కల్పిస్తామని, ఆరోగ్య రక్ష ద్వారా వైద్య సహాయం రూ. 15 లక్షల సహాయం అందిస్తామని, ఆసరా పింఛన్లు రూ.5,016, రైతుబంధు సహాయాన్ని రూ.16 వేలు సహాయం అందిస్తామని మంత్రి ఈశ్వర్ హామీ ఇచ్చారు. తమ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఏడో సారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచులు రేగుల సదన్‌బాబు, మోర సుధాకర్, గుర్రం మనీషారెడ్డి, పైడి చింతలపల్లి ఇన్చార్జి సర్పంచ్ చొప్పరి స్వరూప కుమార్, రచ్చపల్లి ఎంపిటిసి బెల్లాల రోజా రాణి, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొనికెని తిరుపతి, నాయకులు మార్క బాలయ్య, కత్తెర్ల రాజు, తాళ్లపల్లి రాజయ్య, బీసగోని తిరుపతి, బాలసాని శ్రీనివాస్, బెల్లాల లక్ష్మణ్ ప్రసాద్ ,మూల మల్లేశం మార్క సంధ్య, పాక వెంకటేశం, గుర్రం తిరుపతి గౌడ్, ఆవుల శ్రీనివాస్, నాగుల రాజేశం అయిత వెంకటస్వామి, కొత్తమోహన్ మాజీ ఎంపీపీ పాత మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



సుల్తానాబాద్‌రూరల్: దేవునిపల్లిలో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి గొర్రెపిల్లను ఇస్తున్న యాదవులు

- కాంగ్రెసోళ్లు అధికారంలో ఉండి చేసిందేమి..?
- ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టడమే
- సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- సుల్తానాబాద్ మండలంలో పర్యటన

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్ 19: 'కాంగ్రెసోళ్లు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు. ఇపుడు కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను, నాడు కాంగ్రెసోళ్లు ఎందుకు అమలు చేయలేదు. కేవలం తెలంగాణను ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టేందుకే వారి ఆరాటమంతా. ఆ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దు. ఏ రాష్ట్రంలో అభివృద్ధి చేయని సంక్షేమ పథకాలను ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయి. ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం. మన ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌ను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంను చేయాలి' అని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్ గ్రామాల్లో ఆదివారం పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించి, ఓటు అభ్యర్థించారు. అంతకు ముందు సర్పంచ్, నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో నాయకులు, సర్పంచులు దాసరిని గజమాలతో సన్మానించారు. కాగా మహిళలు ఎమ్మెల్యేకు మంగళహారతులతో స్వాగతం పలికి, బొట్టు పెట్టి ఆశీర్వదించారు. పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడారు. దేవునిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేశామని, 114 మందికి గొర్రెల పంపిణీ, 56 మందికి కల్యాణలక్ష్మి, 86 మంది లబ్ధిదారులకు పింఛన్లు, 347 మందికి రైతుబంధు, ఆలయానికి ప్రహరీ, మహిళ సంఘం భవన నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమన్నారు. కొదురుపాకలో 218మందికి పింఛన్లు, 178 మందికి కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, సీసీ రోడ్ల నిర్మాణాలు, కుల సంఘాల భవన నిర్మాణాలతో పాటు విండో చైర్మన్ మోహన్‌రావు రైతుల సంక్షేమం కోసం గోదాములను కూడా నిర్మించారన్నారు. మహిళ సంఘం భవన నిర్మాణాన్ని కూడా పూర్తి చేసుకున్నామన్నారు. కాగా మహిళలు నారాయణపూర్‌లో దాసరిపై పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.

**బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు**

నారాయణపూర్‌లో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రాచకొండ సంపత్ ఆదివారం బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. మళ్లీ వాళ్లు తిరిగి సొంత గూటి అయిన బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ కల్వల శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపూర్‌లో దుబ్బపల్లి యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు డి. రాకుమార్, ఉపాధ్యక్షుడు కల్వల శ్రీధర్, కార్యదర్శి అజయ్‌కుమార్‌తో పాటు అభిలాష్, అరవింద్, చాంద్‌పాషా, అంజి, షకీల్, హబీబ్ కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రచారంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, పార్టీ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ బుర్ర మౌనికశ్రీనివాస్‌గౌడ్, విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, సర్పంచులు లోకిని కోమలతాసారయ్య, మూల స్వరూప, కల్వల శ్రావణ్‌కుమార్, కొయ్యడ స్వప్నారుణ్‌కుమార్, వీరగోని సుజాతారమేశ్‌గౌడ్, యూత్ మండలాధ్యక్షుడు గుడుగుల సతీశ్, ఉప సర్పంచులు స్వరూపాగంగమల్లు, మహేందర్, రామారావు, ఆలయ చైర్మన్ రామస్వామి, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు అట్ల శ్రీనివాస్, కందుకూరి సురేశ్‌చారి, వేణుగోపాల్‌రావు, నాయకులు నరేశ్, అశోక్, ఉత్తమకుమారి, మధుసూదన్, బాలాజీ, హరీశ్, రాజమల్లయ్య, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, సూరశ్యాం, ధీకొండ భూమేశ్‌కుమార్, మైలారం నారాయణ పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

# కాంగ్రెస్ గెలిస్తే కల్లోలమే

- బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన
- తన హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- 27వ డివిజన్‌లో ప్రజా ఆశీర్వాదయాత్ర

గోదావరిఖని, నవంబర్ 19: పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం అల్లకల్లోల మవుతుందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. పథకాలు తెచ్చిందేవరో..అభివృద్ధి చేసిందేవరో ప్రజలు ఆలోచించాలని కోరారు. కేసీఆర్ సారథ్యంలోనే బంగారు తెలంగాణ సాధ్యమని చెప్పారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్‌లో ప్రజాఆశీర్వాదయాత్ర చేపట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉదయం స్థానిక జేఎల్ఎన్ స్టేడియంలో వాకర్స్‌ను, క్రీడాకారులను కలిసి ముచ్చటించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయాచోట్ల కోరుకంటి మాట్లాడుతూ 55 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అరిగోసపడ్డరన్నారు. అప్పుడు రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ. 2 వేలకు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందర ఆపద మొక్కులతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. ప్రజలు వారిని నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరించారు. తెలంగాణ కోసం 45 రోజులు జైలు జీవితం గడిపానన్నారు. గత ఎన్నికల్లో ఉద్యమకారుడిగా గుర్తించి ఎమ్మెల్యేగా పట్టం గట్టారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చానని చెప్పారు. జేఎల్ఎన్ స్టేడియంలో సౌకర్యాల కల్పనకు సింగరేణి అధికారులతో మాట్లాడానని టెండర్ ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిపారు. 8వ కాలనీ స్టేడియంలో ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. క్రికెట్ క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం నెట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కులను, జిమ్ములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి నుంచి స్టేడియంలో షుగర్ వైద్య పరీక్షలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కల్వల శిరీష, నాయకులు అచ్చ వేణు, ఆకుల సత్యనారాయణ, మహంకాళి బాబు, సర్వేశ్, మహేశ్, ప్రదీప్, ప్రభుదాస్, వెంకటేశ్, పటేల్, హనుమంతు, మల్లయ్య, మాదాసు రాంమ్మూర్తి, పీటీ స్వామి, కౌటం బాబు, దేవరాజ్, నాగభూషణం, శ్రీహరి, తోకల రమేశ్, మల్లేశ్, కళావతి ఉన్నారు.

# కోరుకంటి విజయాన్ని కాంక్షిస్తూ..

- రాముని గుండాల కొండకు ఉద్యమకారుల పాదయాత్ర



ఎన్టీపీసీ భీమునిపట్నం చిలుకలయ్య గుడి నుంచి రామగుండం పాదయాత్రలో ఎన్టీపీసీ తెలంగాణ ఉద్యమకారులు

జ్యోతినగర్, నవంబర్ 19: రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలని తెలంగాణ ఉద్యమకారులు పాదయాత్ర చేపట్టారు. ఆదివారం ఎన్టీపీసీ భీమునిపట్నం చిలుకలయ్య గుడి నుంచి రామగుండంలోని రాముని గుండాల కొండకు కాలినడకన బయల్దేరారు. రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ జెండా ఊపి వీరి పాదయాత్రను ప్రారంభించారు. ఉద్యమకారులు ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ మీదుగా రాజీవ్‌రహదారి నుంచి రామగుండం మజీద్ కార్నర్, విలేజ్ రామగుండం రోడ్ నుంచి శ్రీరామ పాదాల కొండమీద నిర్మాణం జరుగుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. కోరుకంటి గెలువాలని ముడుపులు కట్టి మొక్కుకున్నారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు రమణారెడ్డి, క్రిష్ణవేణీ భూమయ్య, కుమ్మరి శ్రీనివాస్ శారద, బీఆర్ఎస్ నాయకురాలు మూల విజయారెడ్డి, ఉద్యమకారులు, నాయకులు ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, లావుడియా వీరాలాల్ చౌహన్, పొల్లాల మల్లేశం, విజయ్‌గౌడ్, దుర్గప్రసాద్, వంశీ, సతీశ్, వెంకటేశ్, కుమార్, ఈదునూరి అశోక్, మెట్టుపల్లి అనిల్‌రావు, చందు, పోషం, శంకర్, ఆనంద్, కమలాకర్, సత్యం, కిషోర్, లింగయ్య పాల్గొన్నారు.